శ్రీ హేవళంబి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

2017-2018

శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిష నిలయం

www.rasiphalalu.tk

హేవళంబి నామ సంవత్సర పంచాంగ శ్రవణ ఫలసరళి



SRI MEDHA DAKSHINA MURTY JYOTISHA NILAYAM

దైవజ్ఞ : కవితా శిరోమణి

శ్రీ పంతుల వెంకట రాధాకృష్ణ (పరాక్రి) సెల్ : 9966455872

శ్రీమతి పంతుల జయ మహేశ్వరి సెల్ : 9966680542

http://www.teluguastrology.tk

Astrologer: P.V.RadhaKrishna (Parakrijaya)

Cell : +91 9966455872, 9966680542, 7013390324, 7013390264

Contact: Parakrijaya@gmail.com, pantulaastro@gmail.com

శ్రీ హేవళంబి నామ సంవత్సర పంచాంగ శ్రవణం

శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం

చాంద్రమాన ప్రకారం ఈ సంవత్సరాన్ని శ్రీ హేవళంబి నామ సంవత్సరంగా పిలుస్తారు. ప్రభవాది 60 సంవత్సరాల్లో 31 వది హేవళంబినామ సంవత్సరం.

మనం యీ పవిత్రదినాన యీ శ్రీ హేవళంబినామ సంవత్సర పంచాంగ శ్రవణమునకు ముందుగా పంచాంగమంటే ఏమిటి , అసలు యీ పంచాంగ శ్రవణ విశిష్టత దాని వలన మన అందరికి కలిగే శుభ ఫలములు ముందుగా తెలుసుకుందాం.

పంచ అంగములు కలది పంచాంగం

శ్లో ॥ తిధ ద్వారంచ నక్షత్రం యోగః కరణ మే వచ ।
పంచాంగస్య ఫలం శృణ్వాన్ గంగా స్నాన ఫలం లభేత్ ॥

1. తిథి , 2. వారం , 3.నక్షత్రం , 4. యోగం , 5. కరణం అనే అయిదు అంగములుగా విభజింపబడి గణించబడిన పంచాంగమును ఈ నూతన సంవత్సరమున వినుట వలన పవిత్ర గంగానదీ తీరమున స్నానము చేసిన పుణ్య ఫలితము మనుజులు పొందగలరని శాస్త్ర ప్రమాణము.

ఈ పంచాంగ శ్రవణం వలన కలుగు ప్రయోజనం తెలియక చాలా మంది వినుటకు ఆశక్తి చూపక యున్నారు. ఆప్రయోజనమున ఈ క్రింది శ్లోకము తెలియ జేయుచున్నది.

శ్లో ॥ తిథేశ్చ శ్రియమాప్నోతి వారాదాయుష్య వర్ధనం ।
నక్షత్రాత్ హరతే పాపం యోగాద్రోగ నివారణం ।
కరణాత్కార్య సిద్ధిశ్చ పంచాంగ ఫలముత్తమం ।
కాలవిత్కర్మకృత్ ధీమాన్ దేవతానుగ్రహం లభేత్ ॥

అనగా 1. తిథిని తెలుసుకొనుట వలన అధిక సంపదలు కలుగుతాయని,
2. వారమును తెలుసుకొనుట వలన ఆయురారోగ్యములు అభివృద్ధి చెందుతాయని,
3.నక్షత్రమును తెలుసుకొనుట వలన పాపములు నశించగలవని ,
4.యోగమును తెలుసుకొనుట వలన వ్యాధుల బాధ పోయి రోగనివారణ కాగలదని,
5.కరణమును వినుట వలన నిర్విఘ్నముగా కార్యములు నెరవేరగలరని అంతేగాక పై కాలజ్ఞానమును పొందుట వలన కర్మలు ఆచరించుట వలన మనకు అయా దేవతల అను గ్రహం లభిస్తుంది.

Astrologer: P.V.RadhaKrishna (Parakrijaya)
Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872, 9492246872

శ్రీ హేవళంబి నామ సంవత్సర
పంచాంగ శ్రవణం
శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం

యింకనూ ఈ పంచాంగ శ్రవణం వలన,

కన్యావనీ కాంచనదిగ్గజాం , గవాం సహస్రం, సతతం ద్విజేభ్యః ।
దత్త్వాఫలం యల్లభేత్ మనుష్య తత్తత్ ఫలం సమృద్ధమ్ ॥

మనం నిరంతరం చేసే అనేక దానములు ఉదా॥ కన్యాదానము , భూదానం , స్వర్ణదానము , అన్నదానము , ఏనుగులు , గోవులు మొ॥ దానముల వలన పుణ్యఫల ప్రాప్తి కలుగుతుంది. అయితే ఇటువంటి దానములు వెయ్యింటికన్నా రెట్టింపుగా ఈ నూతన సంవత్సర పంచాంగం విన్నంతమాత్రముననే లభిస్తుందని శాస్త్రములు తెలియ పరుస్తున్నవి. అలాగే పంచాంగశ్రవణం వలన,

సూర్యుని వలన -------------- శౌర్యము
చంద్రుని వలన ------------ ఇంద్రునితో సమానమైన వైభవము
కుజుని వలన ---------- శుభము, మంగళ ప్రదమైన కార్యనిర్వహణము
బుధుని వలన ------------ బుద్ధి , జ్ఞానవికాశము
గురుని వలన ------------ గౌరవము , కీర్తి ప్రతిష్టలు
శుక్రుని వలన ------------ భోగ భాగ్యములు
శని వలన ------------ అష్టైశ్వర్యములు
రాహువు వలన ----------- బాహు బలము
కేతువు వలన ----------- కులాభివృద్ధి కలుగుతాయి.

కావున మనుజులు పై వివరించిన శుభఫలితములను పొందాలంటే ఈ ఉగాది పర్వదినమున ఉదయముననే లేచి తలస్నానము చేసి నూత్న వస్త్రములను ధరించి వేప ప్రసాదమును (ఉగాది పచ్చడి) సేవించి , ఆలయములను దర్శించి ఉదయకాలమున గాని సాయం సమయములలో గాని పంచాంగం శ్రద్ధగా వినగలిగితే సుఖ శాంతులు ఆయుర్భాగ్యములు పొందగలుగుదురనుటలో ఎటువంటి సందేహము లేదు.అందుకే మన తరంవారు మన తదుపరి తరాలవారికి కూడా ఈ ప్రాశస్త్యమును తెలియపరిచి పిల్లలను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దుకోవాలని ఈ సభా మూలకముగా కోరుచు ఇక కొత్త వత్సర పంచాంగ విశేషములను తెలుసుకుందాం.

Astrologer: P.V.RadhaKrishna (Parakrijaya)
Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872, 9492246872

శ్రీ హేవళంబి నామ సంవత్సర పంచాంగ శ్రవణం

శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం

-: కార్తులు నిర్ణయాలు :-

04.05.2017 చైత్ర శుక్ల నవమి గురువారం, సా॥ 05-10 గం॥ డొల్లు కర్తరి (చిన్నకర్తరి)ప్రారంభం.
11.05.2017 వైశాఖ బహుళ పాడ్యమి గురువారం , నిజ కర్తరి ప్రారంభం.
28.05.2017 వైశాఖ శుక్ల చతుర్థి ఆదివారం కర్తరి త్యాగం (పరిసమాప్తం)

-: గురు మూఢమి :-

12.10.2017 గురువారం మూఢమి ప్రారంభం. 09.11.2017 గురువారం మూఢమి సమాప్తం.

-: శుక్ర మూఢమి :-

30.03.2017 గురువారం మూఢమి సమాప్తం.

28.11.2017 మంగళవారం మూఢమి ప్రారంభం. 19.02.2018 సోమవారం మూఢమి సమాప్తం.

-: మకర సంక్రమణం :-

14.01.2018 శ్రీ హేవళంబి నామవత్సర పుష్య బహుళ త్రయోదశీ ఆదివారం రాత్రి॥ **07.01** ని॥ లకు మూల నక్షత్రయుక్త కర్కాటకలగ్న, ధృవయోగ,వనిజకరణ సమయంలో రవి మకర రాశిలో ప్రవేశం. ఘోర నామధేయము. కాబట్టి 14.01.2018 న మకర సంక్రాంతి పండుగ. మకర సంక్రాంతి పురుషుడు ఘోరనామం శూద్రులకు సుఖం, అగరూదక స్నానం సువృష్టి, ప్రియంగ్వక్షత ధారణ పంటలకు నష్టం, కంబళ వస్త్ర ధారణవల్ల విప్ర నాశనం ,వసా గంధ ముచే అశుభం, నల్లని కలువ పుష్ప ధారణ వల్ల ఫలనాశనం, పగడాభరణ ధారణ వల్ల దుష్టనాశనం , సత్తు పాత్రలో భోజనం రోగ ప్రదం , పెరుగు ఆహరం వలన తేజో నాశనం, తాటిఫల భక్షణ వల్ల శుభం , తోమర శస్త్ర ధరించుటచే యుద్ధప్రదం, దున్నపోతు వాహనము వల్ల క్షుద్బాధ, మయుర ఛత్రధారణ అపమృత్యుభయం తొలగును, లోల ముఖంచే పుష్టి లేకుండుట , తులా ధారణ వ్యాఘ్రారిష్టం, నివిష్టావస్థ మధ్యమ వృష్టి వాయువ్య దిశ దేశారిష్టం, బహుళ త్రయోదశీ తిథి వలన సువృష్టి సస్య , ఆదివారం వలన క్షత్రియ నాశనం,మూల నక్షత్రం వలన శుభం, ధృవయోగం ధైర్యం, వనిజకరణం ధాన్యములకు ధర అధికం, కర్కాటకంలగ్నం వలన స్త్రీచింత ఏనుగులు గుర్రములకు మొ॥ వానికి హాని, బహుళ పక్షం పాడి పంటలు సమృద్ధి, మధ్యాహ్న కాలం వల్ల విప్రులకు నాశనం.

-: పుష్కర నిర్ణయం :-

శ్రీ హేవళంబినామ సంవత్సరం భాద్రపద బహుళ సప్తమి మంగళవారం అనగా తేది.12-09-2017 ఉదయం 06గం.51 నిమిషములకు గురుడు కన్యా రాశి ప్రవేశము కావున కావేరీనదికి పుష్కరములు ప్రారంభం. అప్పటి నుంచి పన్నెండు రోజులు పుష్కర దినములు అవుతాయి

-: గ్రహణములు :-

ఈ సంవత్సరము 2 గ్రహణములు సంభవించును.
చంద్రగ్రహణం : తేది.07-08-2017 నాడు శ్రవణ పౌర్ణిమ సోమవారం రాత్రి 10గం.52 నిమిషములకు స్పర్శ. రాత్రి12గం.48 నిమిషములకు మోక్షం. – చూడామణి నామక చంద్రగ్రహణం
సంపూర్ణ చంద్ర గ్రహణం : తేది.31-01-2018 నాడు మాఘ పౌర్ణిమ బుధవారం సా॥ 05గం.18 నిమిషములకు స్పర్శ. రాత్రి 8గం.41 నిమిషములకు మోక్షం.

-: శని త్రయోదశులు :-


5th August 2017, 19th August 2017, 16th December 2017

Astrologer: P.V.RadhaKrishna (Parakrijaya)
Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872, 9492246872

హేవళంబి

శ్రీ హేవళంబి నామ సంవత్సర వర్షలగ్న జగల్లగ్న ఫలితాంశములు

శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం



వర్షలగ్నం : హేవిళంబి నామ సంవత్సర వర్షలగ్నాన్ని పరిశీలిస్తే మేషం వర్షలగ్నమైనది. కుజుడు లగ్నాధిపతియై లగ్నంలోనే ఉన్నాడు. ఇది చాలా గొప్ప విశేషం. లగ్నం బలము కలిగియున్నది. ఇందువల్ల దేశ రాష్ట్ర ప్రజలు శుభఫలితాలు అనుభవిస్తారు. అభివృద్ధికి ఇది శుభ సంకేతాన్నిస్తోంది. అన్ని రంగాల వారికి కలిసి వచ్చే విధంగా ఉంటుంది. ప్రజలు శుభయోగాన్ననుభవిస్తారు.

రాజ్య లాభ స్థానాధిపతియైన శని భాగ్యరాశిలో ఉన్నాడు. ఆర్థిక పరమైన అభివృద్ధిని దేశం సాధిస్తుంది. లాభ కేతువు వల్ల ప్రజలు ఆధ్యాత్మికంగా దైవబలాన్ని పొందుతారు. ఉపద్రవాలు తగ్గుతాయి. చంద్ర, శుక్ర, రవి గ్రహాలు ద్వాదశంలో ఉండటం వల్ల అనారోగ్యపరమైన సమస్యలు తలెత్తకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలి. ప్రమాదాలకు దూరంగా ఉండాలి. షష్ఠ గురు ప్రభావం అంత మంచిది కాదు. ప్రజలు సామరస్యంతో వ్యవహరించాలి. రాహువు పంచమంలో ఉండటంచేత వైజ్ఞానికాభివృద్ధి సూచితం. పరిశోధన పరంగా కలిసి వస్తుంది. లగ్నంలో బుధుడు ఉండుటచే పాలకులు తెలివిగా వ్యవహరించి సమస్యలను అధిగమిస్తారు.

జగల్లగ్నం : మకరం జగల్లగ్నమై శని లగ్నాధిపతియై ద్వాదశంలో ఉండటం అంత అనుకూలం కాదు. రవి ఉచ్చలో బుధుడితో కూడి ఉన్నాడు. కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా పరిపాలన చేస్తుంది. భాగ్య బృహస్పతియోగం వల్ల ఆర్థికంగా బలపడుతుంది. పంచమ కుజుని వల్ల ప్రపంచంలో భారత దేశానికి గుర్తింపు, గౌరవం లభిస్తాయి. శుక్రుడు పంచమ రాజ్యాధిపతియై తృతీయంలో ఉచ్చలో ఉన్నాడు. దౌత్యపరమైన అభివృద్ధిని సాధించే అవకాశం ఉంది. అన్నివిధాలా సుఖశాంతులకు శుక్రుడు ఉచ్చ స్థితి గోచరిస్తోంది. రాజ్య గత చంద్రుడు ప్రశాంతమైన జీవనాన్నిస్తాడు. వర్షాలు బాగా కురుస్తాయి.

Astrologer: P.V.RadhaKrishna (Parakrijaya), Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872, 9492246872

Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872

శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం

నవనాయకుల ఫలములు

రాజుఫలము : ఈ సంవత్సరములో రాజు బుధుడగుటచే అధికముగా వాయువులు వీచును. మధ్యమముగా వర్షించును. రోగములు, యుద్ధములు, రాజ క్రోధములు కలుగును. రెండవ పంట ఫలించును. లేఖకులకు అభివృద్ధి యుండును. నడక సాధువుగా నున్నను, మంచిగా నడవని స్త్రీ పురుషులానందము పొందరు. మేఘములు అతిగా వర్షించిననూ మధ్యమముగా సస్యములు ఫలించును.

మంత్రిఫలము : ఈ సం॥రమున చంద్రుడు మంత్రి అగుట వలన మంచి వర్షములు కురిసి పంట బాగుగా పండును. క్షేమారోగ్యములతో దేశము సుభిక్షముగా నుండును.

సైన్యాధిపతి ఫలము : ఈ సం॥రము శని సైన్యాధిపతి యగుటచే సేనలు రాజును విడుచును. ప్రజలు అధర్మవర్తనులగుదురు. నల్ల ధాన్యము ఫలించును. రాజులు సేనాహీనులై అధర్మవర్తనులగుదురు. ప్రజలు పాపకర్మలు చేయుదురు. దుష్టకర్మలు చేయువారిచే శిష్టులు నష్టబోవుదురు. పాపాత్ములచే రాజులు కొలువబడుదురు.

సస్యాధిపతి ఫలము : ఈ సం॥రమున సస్యాధిపతి గురుడగుట వలన యవ, గోధుమ, శనగ ధాన్యములు, వృక్షజాతులు బహుళముగా ఫలించును. రాజులు నీతిమార్గమున నుందురు. గోవులు అధికముగా క్షీరములిచ్చును. ధరలు బాగుండును. భూమి అంతయు పచ్చగా నుండును.

ధాన్యాధిపతి ఫలము : ఈ సం॥రములో ధాన్యాధిపతి కుజుడగుట వలన యవలు మొ॥లగు ధాన్యములు నల్ల పెసలు మొదలగుధాన్యములు, ఎఱ్ఱని భూమిలోని పంటలు బాగుగపండును.

అర్ఘ్యాధిపతి ఫలము : ఈ సం॥రములో రవి అర్ఘ్యాధిపతి వలన ధరలు లేకుండుట, అల్పవృష్టి, ప్రజలకు ఆకలిబాధలు, రాజు లకు అన్యోన్యవైరములు కల్గును. రక్తధాన్యవృద్ధి, రక్తమేఘములు జనించును. సూర్యుడర్ఘ్యాధిపతియైన వత్సరమందు సూర్యవంశములో రాజులుదయింతురు.

మేఘాధిపతి ఫలము : ఈ సం॥రము రవి మేఘాధిపతి అగుటవలన మహాభయములు, స్వల్ప వర్షములు కలుగును. ఎఱ్ఱని పంటలు బాగుగా పండును.

రసాధిపతి ఫలము : ఈ సంవత్సరము శని రసాధిపతి అగుటవలన నువ్వులు, మినుములు, బొబ్బర్లు మొ॥లగు నల్ల ధాన్యములు, నల్లని భూములు బాగుగా పండును. మధ్యమ వర్షము కురియును. పంట తక్కువగా పండును. రసజాతులు, వేదములు క్షీణించును. మ్లేచ్ఛ దేశములకు వర్షము బాగుగా కురియును.

నీరసాధిపతి ఫలము : గురుడు ఈ సం॥రమున నీరసాధి పతియగుట వలన పోకకాయలు (వక్కలు) సమస్త రత్నములు, సువర్ణము, ధాన్యములు, ప్రత్తి, చర్మములు, పూలు, చందనము వృద్ధిగా నుండును. ద్విజులు సుఖింతురు. పసుపు, పీతవర్ణ వస్త్రములు, వృద్ధిలో నుండును.

శ్రీ హేవళంబి నామ సంవత్సర
కందాయ ఫలితములు

Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872, 9492246872

శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం

అశ్వని	భరణి	కృత్తిక	రోహిణి	మృగశిర	ఆరుద్ర	పునర్వసు	పుష్యమి	ఆశ్లేష
1	4	7	2	5	0	3	6	1
1	2	0	1	2	0	1	2	0
4	1	3	0	2	4	1	3	0
మఖ	పుబ్బ	ఉత్తర	హస్త	చిత్త	స్వాతి	విశాఖ	అనూరాధ	జ్యేష్ఠ
4	7	2	5	0	3	6	1	4
1	2	0	1	2	0	1	2	0
2	4	1	3	0	2	4	1	3
మూల	పూ.షాఢ	ఉ.షాఢ	శ్రవణం	ధనిష్ఠ	శతభిషం	పూ.భాద్ర	ఉ.భాద్ర	రేవతి
7	2	5	0	3	6	1	4	7
1	2	0	1	2	0	1	2	0
0	2	4	1	3	0	2	4	1

బేసి సంఖ్య ధనలాభం, సరిసంఖ్య సమఫలం, సున్నా శూన్యఫలం. మొదటి కందాయం సున్నా అయితే వ్యాధి. రెండవ కందాయం సున్నా అయితే భయం. మూడవ కందాయం సున్నా అయితే కీడు. మూడూ సున్నా అయితే ఫలితం కూడా శూన్యమే.

సంవత్సర ఫలము

అశ్వని	పుష్యమి	స్వాతి	అభిజిత్తులకు	యుద్ధభయం
భరణి	ఆశ్రేష	విశాఖ	శ్రవణములకు	అలంకారప్రాప్తి
కృత్తిక	మఖ	అనురాధ	ధనిష్ఠలకు	రోగభయం
రోహిణి	పూ.ఫ	జ్యేష్ఠ	శతతారలకు	ఆయుర్వృద్ధి
మృగశిర	ఉత్తర	మూల	పూర్వభాద్రలకు	ధనలాభం
ఆర్ద్ర	హస్త	పూషా	ఉత్తరాభాద్రలకు	మనస్తాపం
పునర్వసు	చిత్ర	ఉషా	రేవతులకు	రాజపూజ్యం

శ్రీ హేవళంబి నామ సంవత్సర మేషరాశి ఫలితాలు

Astrologer: P.V.RadhaKrishna (Parakrijaya)
Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872, 9966680542

శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం

2 3	బు ల 1 కు	ర చం శు కే 12 11
4	మేష రాశి	10
రా 5 గు 6	7	8 9 శ

మేషరాశి ఫలము

అశ్వని 1,2,3,4, భరణి 1,2,3,4,కృత్తిక 1

ఆదాయం : 8 వ్యయం :14

రాజపూజ్యం : 4 అవమానం 3

Aries

గ్రహం	నుండి	వరకు	రాశి	స్థానం	ఫలం
గురుడు	ఉగాది 12-9-2017	12-9-2017 17-3-2018	కన్య తుల	షష్ఠమం సప్తమం	ధనవ్యయం భోగం
శని	ఉగాది 20-6-2017 26-10-2017	20-6-2017 26-10-2017 17-3-2018	ధనస్సు వృశ్చికం ధనస్సు	నవమం అష్టమం నవమం	మిశ్రమం ఆరోగ్యభంగం మిశ్రమం
రాహువు కేతువు	ఉగాది 18-8-2017	18-8-2017 17-03-2018	సింహం/కుంభం కర్కా/మకరం	పంచ/లాభం చతుర్ధ/దశమం	ధనవృద్ధి స్థానభ్రంశం

ఈ రాశి వారికి గురుడు ఉగాది నుండి **12-09-2017** వరకు ఆరింట లోహమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **7** ట రజిత మూర్తిగా సంచరించును.శని ఉగాది నుండి **20-06-2017** వరకు నవమ స్థానమైన ధనూరాశి యందు **26-10-2017** వరకు వృశ్చికరాశియందు తదుపరి సంవత్సరాంత్యంవరకు ధనూరాశియందు రజితమూర్తిగా సంచరించును. రాహువు ఉగాది నుండి**18-08-2017** వరకు **5**వ స్థానమందు సువర్ణమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యంవరకు **4**వ స్థానమందు తామ్రమూర్తిగా సంచరించును. కేతువు ఉగాది నుండి **18-08-2017** వరకు **11**వ స్థానమందు సువర్ణమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **10**వ స్థానమందు తామ్రమూర్తిగా సంచరించును.

ఈ రాశి వారికి గ్రహాంశములను పరిశీలింపగా గురు బలము తక్కువగా ఉన్నది. గురుని షష్ట సంచారము వలన కుటుంబ సఖ్యత లోపభూయిష్టము. పుత్ర మిత్ర కళత్రాదుల వైషమ్యము కృంగదీయును. సంవత్సర ఉత్తరార్ధమున సర్వకార్యములూ సిద్ధించును. శని భాగ్యరాశి సంచారము సౌఖ్యలోపమును కలిగించును. శని అష్టమ సంచారము కూడా స్థాన చలనమును వృధా ప్రయాణములను అనారోగ్యమును సూచించును. సంపాదించిన మొత్తము ఖర్చగును. ఇతరుల జాలి దయ లభించును. ఆకస్మిక ప్రమాదములకు ఆస్కారము కలదు. సెప్టెంబరు నెల తరువాత నుండి కొంత విజయవంతమగు కాలము. రాహు,కేతు సంచారములు కూడా అరిష్ట స్థానములందే కలవు.

హేమలంబమున విలంబమగు విద్యా ప్రమాణములు గలవు. శ్రమించిన గానీ ఉత్తీర్ణులగుట కష్టము. వ్యవసాయదారులకు ఖచ్చితముగా రెండవ పంటే లాభము చేకూర్చును. ఈ రాశి వారికి వివాహములు జరిగి పుత్రప్రాప్తి కలుగును. ఇతరుల సహాయము స్వల్పముగా తోచును. రాజకీయ జీవనము కలిసి రాదు. ఉపాధ్యాయ ఉద్యోగేతరులకు తప్పని సరి బదిలీలు. ఇతర చేతి వృత్తుల వారికి సినీ కళా రంగముల వారికి ఉత్తరార్ధమే యోగించును. వ్యాపారస్తులు స్వల్పమగు లాభములను పొందగలరు.

గురుగ్రహ యంత్రము గురుదోష నివారణగా పొంది పూజింపవలెను. ప్రథమార్ధమున గురువార నియమములు శనగలు దానము చేయుట ఉపయుక్తము. దక్షిణామూర్తిని పూజించుట అభిషేకించుట మేలు. దుర్గా సూక్త పారాయణము చండీ యాగ దర్శనము - సోమ, గురు, శుక్ర వారముల నియమము పాటించుట మంచిది.

అదృష్టసంఖ్య : '9', 1,2,3,4,7 మిత్ర సంఖ్యలు, 9,18,27 తేదీలు
మంగళ, ఆది, సోమ, గురువారములు మంచివి.
అదృష్ట రత్నం : అశ్వని వైఢూర్యము, భరణి వజ్రము, కృత్తిక కెంపు, ధరించవలయును.
రుద్రాక్షధారణం : షణ్ముఖి, పంచదశముఖి, గౌరీశంకర, రుద్రాక్షలు ధరించవలయును.

శ్రీ హేవళంబి నామ సంవత్సర వృషభరాశి ఫలితాలు

Astrologer: P.V.RadhaKrishna (Parakrijaya)
Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872, 9966680542

శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం

2 / ల 1	కు, బు 12	11 ర, చం, శు, కే 10
3	వృషభ రాశి	9
రా 4 / గు 5	6	7 / 8 శ

వృషభరాశి ఫలము

కృత్తిక 2,3,4, రోహిణి 1,2,3,4, మృగశిర 1,2

ఆదాయం : 2 వ్యయం : 8
రాజపూజ్యం : 7 అవమానం : 3

Taurus

గ్రహం	నుండి	వరకు	రాశి	స్థానం	ఫలం
గురుడు	ఉగాది 12-9-2017	12-9-2017 17-3-2018	కన్య తుల	పంచమం షష్ఠం	లాభం ధనవ్యయం
శని	ఉగాది 20-6-2017 26-10-2017	20-6-2017 26-10-2017 17-3-2018	ధనస్సు వృశ్చికం ధనస్సు	అష్టమం సప్తమం అష్టమం	ఆరోగ్యభంగం కలహం ఆరోగ్యభంగం
రాహువు కేతువు	ఉగాది 18-8-2017	18-8-2017 17-3-2018	సింహం/కుంభం కర్కా/మకరం	చతుర్థం/రాజ్యం తృతీయ/నవమం	వ్యతిరేకత లాభం

ఈ రాశి వారికి గురుడు ఉగాది నుండి **12-09-2017** వరకు ఐదింట తామ్రమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **6**ట సువర్ణమూర్తిగా సంచరించును.శని ఉగాది నుండి **20-06-2017** వరకు అష్టమ స్థానమైన ధనూరాశి యందు **26-10-2017** వరకు వృశ్చికరాశియందు తదుపరి సంవత్సరాంత్యంవరకు ధనూరాశియందు లోహమూర్తిగా సంచరించును. రాహువు ఉగాది నుండి**18-08-2017** వరకు **4**వ స్థానమందు రజితమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యంవరకు **3**వ స్థానమందు రజితమూర్తిగా సంచరించును. కేతువు ఉగాది నుండి **18-08-2017** వరకు **10**వ స్థానమందు రజితమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **9**వ స్థానమందు రజితమూర్తిగా సంచరించును.

ఈ రాశి వారికి హేమలంబ పూర్వార్థము మేలు చేకూర్చును పుత్ర మూలక లాభములు కలవు. గురుని షష్ఠసంచారము ధన నష్ట దాయకము. రాహు కేతు సంచారములు మానసిక క్లేశమును వ్యాధిభయమును సూచించును.స్థానచలనము కూడా కలుగును.విద్యార్థులు కష్టముమీద ఉత్తీర్ణులగుదురు.ఉద్యోగ జీవనులకు పై అధికారుల ఒత్తిడి ఉండును. వ్యవసాయదారులకు రెండవపంట కలిసి వచ్చును. అన్ని రంగములవారూ కడు జాగురూకతతో ఆచితూచి ముందడుగు వేయువలెను. ముఖ్య కార్యములన్నీ సంవత్సర ప్రథమార్థమునందే నెరవేర్చ దగును.

గురు శని రాహు కేతు బలములు ఉత్తరార్థమున తక్కువగుచు అనూహ్యమగు మార్పులు కలుగు చుండును తలచిన దానికన్నా భిన్న ఫలితములను పొందుదురు. పద్ధతిగా చేయు పనులందు గూడా చుక్కెదురుగా నుండును. ఆరోగ్యమందు గూడా అట్టి స్థితులే కానవచ్చుచున్నవి. ఉపాధ్యయులకు పెనం మీద నుండి పొయ్యిలో పడినట్లు ఉండును. రాజకీయ నాయకులు చేయు పనులు బెడిసి కొట్టును. వృత్తి కళా రంగముల వారికి జీవనశైలి కరడుగట్టి అమ్ముడుపోయి బ్రతుక వలసి వచ్చును.

ఈ రాశివారు దైవ గ్రహానుకూలతలకై మిక్కిలి ప్రయత్నము చేయువలెను. శనిదోష నివారణకు మందపల్లి దర్శించుట తైలాభిషేకములు శివాభిషేకములు చేయించుట శ్రీయస్కరము. బంధుమరణములు తథ్యము.శని,మంగళ వార నియమములు పాటించవలెను. అమ్మవారి ఆరాధన సకల శ్రీయస్కరము. రాహుగ్రహ యంత్ర కవచములు ధరించుట మంచిది.

అదృష్ట సంఖ్య : **'6'** 6,15,24 తేదీలు శుక్రవారం శుభం. 5,8 తేదీలు బుధవారం, శనివారం కలిపిన మరింత యోగప్రదం.
అదృష్ట రత్నం : కృత్తిక–కెంపు, రోహిణి–ముత్యం, మృగశిర–పగడం ధరించవలయును.
రుద్రాక్షధారణం : పంచముఖి, చతుర్దశముఖి, ఏకవింశతి ముఖి (5,14,21 ముఖాలు)

శ్రీ హేవళంబి నామ సంవత్సర మిథునరాశి ఫలితాలు

Astrologer: P.V.RadhaKrishna (Parakrijaya)
Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872, 9966680542

శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం

ల 1 / 12	బు కు 11	10 ర చం శు / 9 కే
2	మిథున రాశి	క
రా 3 / గు 4	5	6 / 7 శ

మిథునరాశి ఫలము

మృగశిర 3,4, అరుద్ర 1,2,3,4, పునర్వసు 1,2,3

ఆదాయం : 5 వ్యయం : 5

రాజపూజ్యం : 3 అవమానం : 6

Gemini

గ్రహం	నుండి	వరకు	రాశి	స్థానం	ఫలం
గురుడు	ఉగాది 12-9-2017	12-9-2017 17-3-2018	కన్య తుల	చతుర్థం పంచమం	ధనవ్యయం లాభం
శని	ఉగాది 20-6-2017 26-10-2017	20-6-2017 26-10-2017 17-3-2018	ధనస్సు వృశ్చికం ధనస్సు	సప్తమం షష్ఠం సప్తమం	కలహం లాభం కలహం
రాహువు కేతువు	ఉగాది 18-8-2017	18-8-2017 17-3-2018	సింహం/కుంభం కర్కా/మకరం	తృతీయ/నవమం ద్వితీయ/అష్టమం	లాభం ఆరోగ్యభంగం

ఈ రాశి వారికి గురుడు ఉగాది నుండి **12-09-2017** వరకు నాల్గింట సువర్ణ మూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **5**ట లోహ మూర్తిగా సంచరించును.శని ఉగాది నుండి **20-06-2017** వరకు సప్తమ స్థానమైన ధనూరాశి యందు **26-10-2017** వరకు వృశ్చికరాశి యందు తదుపరి సంవత్సరాంత్యంవరకు ధనూరాశియందు తామ్రమూర్తిగా సంచరించును. రాహువు ఉగాది నుండి**18-08-2017** వరకు **3**వ స్థానమందు లోహమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యంవరకు **2**వ స్థానమందు సువర్ణ మూర్తిగా సంచరించును. కేతువు ఉగాది నుండి **18-08-2017** వరకు **9**వ స్థానమందు లోహమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **8**వ స్థానమందు సువర్ణ మూర్తిగా సంచరించును.

ఈ రాశివారు ఆడంబర జీవనలు అగుదురు. గురు బలము బాగున్నది. ఆదాయమునకు మించి ఖర్చు చేయుదురు. అహంభావ యుక్తముగా ప్రవర్తింతురు. చేపట్టిన పనలు విజయవంతమగును. శుభకార్యములు చేయుదురు. రోగ నిరోధక శక్తి పెరుగును. శక్తికి మించికూడా పని చేయుదురు. మంచి ఖ్యాతి పేరు పొందుదురు. పూర్వార్థమున మతృ వర్గ క్లేశములు పుత్ర మూలక లాభములు ఉండును. మంచి మనో ధైర్యముతో ముందడుగు వేయుదురు. విద్యార్థులు ప్రథమ శ్రేణి సాధింప గలరు. వ్యాపారులకు బహు లాభములు. సినీ కళారంగముల వారు రాజకీయ నాయకులు సన్మానములు అవార్డులూ పొందుదురు. మంచి వివాహయోగ కాలము. ఖర్చుకు పెనకాడక మంచి ఫలితములను సాధింపగలరు.

ఉపాధ్యాయ ఉద్యోగ రంగములవారికి ప్రమోషన్లు కోరుకున్న స్థలములకు బదిలీలు సంభవింపగలవు. ఇతరులను పట్టించు కొనకుండా తమ ఇష్టారాజ్యముగా వ్యవహరింపగలరు. వ్యవసాయదారులకు రెండు పంటలూ లాభించును. సినీ క్రీడా రంగముల వారు యెనలేని ఖ్యాతిని ఆర్జించగలరు. చేతి వృత్తుల వారికి కూడా లాభదాయకమే.

వీరు ఈ సంవత్సరమున నరఘోషయంత్రమును పూజించుట యుక్తము. శివశక్తులను ఆరాధించుట మంచిది. తక్కువ మాట్లాడి ఎక్కువ శ్రమింపవలెను. మూడు పువ్వులు ఆరు కాయలుగా నుండును. సక్రమమైన జీవన రీతులు భగవద్భక్తి కలిగి యుండుట ముఖ్యము.

అదృష్ట సంఖ్య :**'5'** 5,14,23 తేదీలు బుధవారములతో కలసివచ్చిన యోగం 1,3,4,6,8,9, ఆది, మంగళ, గురు, శుక్రవారములు శుభం.

అదృష్ట రత్నం :మృగశిర వారు పగడం, ఆరుద్రవారు గోమేధికం, పునర్వసు వారు కనకపుష్యరాగం ధరించవలెను.

రుద్రాక్ష ధారణం :చతుర్ముఖి, త్రయోదశముఖి, నవదశముఖి (4,13,19)

శ్రీ హేవళంబి నామ సంవత్సర కర్కాటక రాశి ఫలితాలు
Astrologer: P.V.RadhaKrishna (Parakrijaya)
Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872, 9492246872
శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం

11 12	కు బు 10	ర చం శు 9 కే 8
ల 1	కర్కాటక రాశి	7
రా 2 గు 3	4	5 శ 6

కర్కాటకరాశి ఫలము

పునర్వసు 4, పుష్యమి 1,2,3,4, ఆశ్లేష 1,2,3,4

ఆదాయం : 14 వ్యయం : 2

రాజపూజ్యం : 6 అవమానం : 6 Cancer

గ్రహం	నుండి	వరకు	రాశి	స్థానం	ఫలం
గురుడు	ఉగాది 12-9-2017	12-9-2017 17-3-2018	కన్య తుల	తృతీయం చతుర్థం	శుభం ధనవ్యయం
శని	ఉగాది 20-6-2017 26-10-2017	20-6-2017 26-10-2017 17-3-2018	ధనస్సు వృశ్చికం ధనస్సు	షష్ఠం పంచమం షష్ఠం	లాభం మిశ్రమం లాభం
రాహువు కేతువు	ఉగాది 18-8-2017	18-8-2017 17-3-2018	సింహం/కుంభం కర్కా/మకరం	ద్వితీయం/అష్టమం జన్మం/సప్తమం	ధననష్టం శారీరపీడ

ఈ రాశి వారికి గురుడు ఉగాది నుండి **12-09-2017** వరకు **3**ట రజితమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **4** ట సువర్ణమూర్తిగా సంచరించును.శని ఉగాది నుండి **20-06-2017** వరకు **6**ట స్థానమైన ధనూరాశి యందు **26-10-2017** వరకు వృశ్చికరాశియందు తదుపరి సంవత్సరాంత్యంవరకు ధనూరాశియందు సువర్ణమూర్తిగా సంచరించును. రాహువు ఉగాది నుండి**18-08-2017** వరకు **2**వ స్థానమందు తామ్రమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యంవరకు **1**వ స్థానమందు లోహమూర్తిగా సంచరించును. కేతువు ఉగాది నుండి **18-08-2017** వరకు **8**వ స్థానమందు తామ్రమూర్తిగా తదుపరిసంవత్సరాంత్యం వరకు **7**వ స్థానమందు లోహమూర్తిగా సంచరించును.

ఈ రాశివారి పరిశీలనమున గురు బలము తగ్గియున్నది. రాహుకేతు బలములు అంతంతమాత్రమే. శని షష్ట సంచారము మాత్రము ధనలాభములను చేకూర్చగలదు. ద్వితీయార్థము మాతృ పుత్ర క్లేశములు బుద్ధిమాంద్యము కళత్రపీడ సూచనీయము. ఎక్కువ సంచారము (త్రిప్పట) శ్రమయుండును. ఆర్థికముగా ప్రయోజనములు చేకూరును. విద్యార్థులు కష్టించినగానీ మంచి ఫలితములను పొందలేరు. ఉపాధ్యాయ ఉద్యోగ జీవనులకు స్థాన చలనము బదిలీలు అనివార్యమగును. వ్యవసాయ దారులకు మాత్రము రెండు పంటలూ కలిసి వచ్చును. సినీ కళాకారులకు వ్యాపారులకు న్యాయవాదులకు కొంత గడ్డుకాలము.

ప్రథమార్థముకన్నా ఈ సంవత్సర ఉత్తరార్థము కొంత బాగుగా తోచును. కార్యాలోచనములయందు చాలా జాగ్రత్త అవసరము. మీ అంచనాలు తారుమారు కావచ్చును. ఈ రాశి వారు కుటుంబ సౌఖ్యమునకై తహతహ పడుదురు. తప్పు తెలియని కలహములు ఆకస్మికముగా భయపెట్టును. జాగ్రత్త పడు అవకాశములు కూడా తక్కువేయని చెప్పవలెను. శుక్ర, శనివారములు కొంత యోగించును. అన్ని రంగముల వారికీ సామాన్య ఫలితములే సూచనీయము.

కాళహస్తి క్షేత్రమును దర్శించుట రాహు కేతు గ్రహ జపము యంత్ర పూజనము కొంతమేలు చేయును.మంగళ శనివారములందు కేజీంబావు మినుములుఉలవలు దానమీయ దగును. శివాభిషేకములు నియమ బద్ధముగా నడుచుకొనుట ముఖ్యము.

అదృష్ట సంఖ్య : '2' 1,4,7 మిత్ర సంఖ్యలు ఆది, సోమవారములు కలిసిన శుభం
అదృష్ట రత్నం : పునర్వసు-పుష్యరాగం, పుష్యమి-నీలం, ఆశ్లేష-పచ్చ ధరించవలెను
రుద్రాక్ష ధారణం : ద్విముఖి, ఏకాదశముఖి, గర్భగౌరీ ధరించవలెను.

శ్రీ హేవళంబి నామ సంవత్సర సింహ రాశి ఫలితాలు

Astrologer: P.V.RadhaKrishna (Parakrijaya)
Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872, 9966680542
శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం

10 / 11	కు బు	ర చం శు 8 / కే 7	
12	సింహ రాశి		6
రా ల 1 / గు 2	3	4 / 5 శ	

సింహరాశి ఫలము

మఘ 1,2,3,4, పుబ్బ 1,2,3,4, ఉత్తర 1

ఆదాయం : 2 వ్యయం : 14

రాజపూజ్యం : 2 అవమానం : 2

గ్రహం	నుండి	వరకు	రాశి	స్థానం	ఫలం
గురుడు	ఉగాది 12-9-2017	12-9-2017 17-3-2018	కన్య తుల	ద్వితీయం తృతీయం	శుభం మిశ్రమం
శని	ఉగాది 20-6-2017 26-10-2017	20-6-2017 26-10-2017 17-3-2018	ధనస్సు వృశ్చికం ధనస్సు	పంచమం అర్ధాష్టమం పంచమం	మిశ్రమం ఆరోగ్యభంగం మిశ్రమం
రాహువు కేతువు	ఉగాది 18-8-2017	18-8-2017 17-3-2018	సింహం/కుంభం కర్కాటకం/మకరం	జన్మం/సప్తమం వ్యయం/షష్టం	శారీరకశ్రమ లాభం

ఈ రాశి వారికి గురుడు ఉగాది నుండి **12-09-2017** వరకు **2**ట లోహమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **3**ట తామ్రమూర్తిగా సంచరించును.శని ఉగాది నుండి **20-06-2017** వరకు పంచమ స్థానమైన ధనూరాశి యందు **26-10-2017** వరకు వృశ్చికరాశియందు తదుపరి సంవత్సరాంత్యంవరకు ధనూరాశియందు రజితమూర్తిగా సంచరించును. రాహువు ఉగాది నుండి**18-08-2017** వరకు **1**వ స్థానమందు రజితమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యంవరకు **12**వ స్థానమందు సువర్ణమూర్తిగా సంచరించును. కేతువు ఉగాది నుండి **18-08-2017** వరకు **7**వ స్థానమందు రజితమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **6**వ స్థానమందు సువర్ణమూర్తిగా సంచరించును.

ఈ రాశివారికి గురు కేతు బలములు బాగున్నవి. శుభాశుభ మిశ్రమముగా ఉండును. సంపాదించినది కూడబెట్టగలరు. సామాజిక గౌరవము తగ్గను. ఒకచో అవమానములకూ లోనగుదురు. శని అర్ధాష్టమ సంచారము చిన్నప్రమాదములను పుత్రక్లేశమును బంధు విరోధమును సూచించును. రాహు కేతు స్థితులు కూడా కొద్దిపాటి భయాందోళనలకు గురి చేయును. విద్యార్థులు ఉత్తీర్ణులగుదురు. బుద్ధిమాంద్యము విద్యానాశము సూచితములు.ఉపాధ్యాయులకు ఉద్యోగ జీవనులకు సంకటకాలముగాతోచును. మాటచెల్లకుండును.వ్యాపారులకు ప్రథమార్థము కలసివచ్చును. సినీ కళారంగములవారు ఎక్కువ అవమానములు ఎదుర్కొనవచ్చును.వ్యవసాయదారులకు ఉత్తరార్థము అనుకూలింపగలదు. రాజకీయనాయకులకు మాత్రము గడ్డుకాలమే. అన్ని రంగములవారికీ నవంబరు తదుపరి కొంత ఉపశమనము కలుగును.

పూర్వార్థము యోగదాయకమైనను ఉత్తరార్థము అస్తవ్యస్తముగా నుండును.ఎంతో కొంత తికమకలు తప్పవు. లాభవంతమైన పనులు కూడా కొంత నష్ట కష్టదాయకమగును. వ్యవసాయదారులకు రెండవపంట కలసి వచ్చును. బద్ధకము అలసట త్రిప్పట ఉండును. కొందరు విదేశీయానముల వలన నష్టపోవుదురు.

ఆది,మంగళ,బుధవారములు కలసి వచ్చును. రాహు,కేతు గ్రహఅనుగ్రహమునకై యత్నింపవలెను. శని అతిచార వక్రగమనములందు జాగ్రత్త అవసరము. ఆకస్మిక ప్రమాదములకు అవకాశమున్నది. దుర్గారాధన సుబ్రమణ్య వినాయక పూజలు ముఖ్యము సంకష్టహర చతుర్థి పాటింపదగినది. దుర్గాయంత్ర ధారణము మంచిది.

అదృష్ట సంఖ్య : '1' 2,3,4,7,9 మిత్ర సంఖ్యలు ఆది, సోమ,గురు,మంగళ వారములు కలిసిన శుభము.

అదృష్ట రత్నం : మఘ–వైఢూర్యము, పుబ్బ–వజ్రము, ఉత్తర–కెంపు ధరించవలెను.

రుద్రాక్ష ధారణం : ఏకముఖి, దశముఖి, త్రిజుటి ధరించవలెను.

శ్రీ హేవళంబి నామ సంవత్సర కన్యరాశి ఫలితాలు

Astrologer: P.V.RadhaKrishna (Parakrijaya)
Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872, 9492246872
శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం

9 10	కు బు 8	ర చం శు 7 కే 6
11	కన్య రాశి	5
రా 12 1 గు ల	2	3 4 శ

కన్యరాశి ఫలము



ఉత్తర 2,3,4, హస్త 1,2,3,4, చిత్త 1,2

ఆదాయం : 5 వ్యయం : 5

రాజపూజ్యం : 5 అవమానం : 2

గ్రహం	నుండి	వరకు	రాశి	స్థానం	ఫలం
గురుడు	ఉగాది 12-9-2017	12-9-2017 17-3-2018	కన్య తుల	జన్మం ద్వితీయం	శ్రమాధిక్యం శుభం
శని	ఉగాది 20-6-2017 26-10-2017	20-6-2017 26-10-2017 17-3-2018	ధనస్సు వృశ్చికం ధనస్సు	అర్ధాష్టమం తృతీయం అర్ధాష్టమం	ఆరోగ్యభంగం సర్వకార్యజయం ఆరోగ్యభంగం
రాహువు కేతువు	ఉగాది 18-8-2017	18-8-2017 17-3-2018	సింహం/కుంభం కర్కా/మకరం	వ్యయం/షష్టం లాభం/పంచమం	మిశ్రమం లాభం

ఈ రాశి వారికి గురుడు ఉగాది నుండి **12-09-2017** వరకు **1**ట తామ్రమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **2**ట రజితమూర్తిగా సంచరించును. శని ఉగాది నుండి **20-06-2017** వరకు చతుర్ధ స్థానమైన ధనూరాశి యందు **26-10-2017** వరకు వృశ్చికరాశియందు తదుపరి సంవత్సరాంత్యంవరకు ధనూరాశియందు లోహమూర్తిగా సంచరించును. రాహువు ఉగాది నుండి**18-08-2017** వరకు **12**వ స్థానమందు సువర్ణమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యంవరకు **11**వ స్థానమందు తామ్రమూర్తిగా సంచరించును. కేతువు ఉగాది నుండి **18-08-2017** వరకు **6**వ స్థానమందు సువర్ణమూర్తిగా తదుపరిసంవత్సరాంత్యం వరకు **5**వ స్థానమందు తామ్రమూర్తిగా సంచరించును.

ఈ రాశివారు పూర్వార్థముకన్నా ఉత్తరార్థమందు చూపరులకు ఆనందదాయకులగుదురు. గురు రాహు బలములు బాగున్నవి. శని కేతువుల బలము సామాన్యము. ఈ వత్సరమున వీరు ఆకర్షనీయులగుదురు. కొందరు విదేశములనుండి స్వస్థలములకు చేరుకొందురు. కుటుంబ సౌఖ్యమును పొందగలరు. జరుగు సంఘటనలు కూడా కళ్ళుపేడుకగా ఉండును. శని అతిచార వక్ర సమయములందు చిన్న ప్రమాదములకు ఆస్కారము కలదు. ఆరోగ్య మానసిక రుగ్మతలు అధిక ఖర్చులు సూచనీయములు.

రాజకీయ నాయకులకు అభిమానులు పెరుగుదురు.విద్యార్థులు ఉత్తమ ఫలితములను సాధింతురు.వ్యాపారులకు లాభకాలము. సినీరాజకీయ క్రీడాకారులు సన్మానములు పొందుదురు. వైద్య న్యాయవాద వృత్తులవారు గొప్ప సంపదలు విజయములు సాధింపగలరు. ఉపాధ్యాయ ఉద్యోగజీవనులకు స్థానచలనములు అధిక ఖర్చులు సూచితములు. వ్యవసాయదారులకురెండు పంటలూ అనుకూలము. అన్నిరంగముల వారూ ఆదర్శప్రాయమగు జీవనమును సాగింతురు.

శని అర్ధాష్టమ కాలము దోషప్రదమై ఉన్నది కావునా తిలాదానమిచ్చుట శివాభిషేకములు ముఖ్యము. గురు జన్మరాశి సంచారముగూడా ప్రథమార్థమున కలదు కావునా శనగలు దానమీయుట మేథా దక్షిణామూర్తీ యంత్ర కవచ ధారణలు మంచిది. శివపార్వతులను దర్శించుట వలన అన్నిటా మీరు ఆకర్షణీయులగుదురు. ఆది బుధ గురువారములు యోగించును. స్వాతిశయములేకుండా ప్రవర్తించుట మంచిది.

అదృష్ట సంఖ్య : **'5'** 1,4,6 మిత్ర సంఖ్యలు. 14,23 తేదీలు ఆది,బుధ, శుక్రవారములు
అదృష్ట రత్నం : ఉత్తర-కెంపు, హస్త-ముత్యం, చిత్త-పగడం ధరించవలెను
రుద్రాక్ష ధారణం: చతుర్ముఖి, త్రయోదశముఖి, నవదశముఖి ధరించిన శుభం

శ్రీ హేవళంబి నామ సంవత్సర తులరాశి ఫలితాలు

Astrologer: P.V.RadhaKrishna (Parakrijaya)
Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872, 9966680542

శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం

9 / 8	కు బు 7	ర 6 శు కే 5
10	తుల రాశి	4
రా 11 / గు 12	1 ల	2 కు / 3 శ

తులరాశి ఫలము

చిత్త 3,4, స్వాతి 1,2,3,4, విశాఖ 1,2,3

ఆదాయం : 2 వ్యయం : 8
రాజపూజ్యం : 1 అవమానం : 5

Libra

గ్రహం	నుండి	వరకు	రాశి	స్థానం	ఫలం
గురుడు	ఉగాది 12-9-2017	12-9-2017 17-3-2018	కన్య తుల	వ్యయం జన్మం	ధనవ్యయం శ్రమాధిక్యం
శని	ఉగాది 20-6-2017 26-10-2017	20-6-2017 26-10-2017 17-3-2018	ధనస్సు వృశ్చికం ధనస్సు	తృతీయం ద్వితీయం తృతీయం	సర్వకార్యజయం ధననష్టం సర్వకార్యజయం
రాహువు కేతువు	ఉగాది 18-8-2017	18-8-2017 17-3-2018	సింహం/కుంభం కర్కా/మకరం	లాభం/పంచమం దశమం/చతుర్థం	జయం స్థానచలనం

ఈ రాశి వారికి గురుడు ఉగాది నుండి **12-09-2017** వరకు **12**ట రజితమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **1**ట లోహమూర్తిగా సంచరించును. శని ఉగాది నుండి **20-06-2017** వరకు తృతీయ స్థానమైన ధనూరాశి యందు **26-10-2017** వరకు వృశ్చికరాశియందు తదుపరి సంవత్సరాంత్యంవరకు ధనూరాశియందు తామ్రమూర్తిగా సంచరించును. రాహువు ఉగాది నుండి**18-08-2017** వరకు **11**వ స్థానమందు లోహమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యంవరకు **10**వ స్థాన మందు రజితమూర్తిగా సంచరించును. కేతువు ఉగాది నుండి **18-08-2017** వరకు **5**వ స్థానమందు లోహమూర్తిగా తదుపరిసంవత్సరాంత్యం వరకు **4**వ స్థానమందు రజితమూర్తిగా సంచరించును.

ఈ రాశివారికి శుభాశుభ మిశ్రమముగా యుండును. సామాన్య ఫలితములు మాత్రమే సూచనీయములు. శుభ మూలక ధనవ్యయమగును.గురుని వ్యయ జన్మసంచారములు పెద్ద స్థానచలనమునే సూచించును. ఆకర్షణీయత పెరుగును. శని సంచారము ధన నష్టమును స్వదేశాగమనమును చిన్న వాహన ప్రమాదములనూ సూచించును. రాహు కేతు స్థితులను బట్టీ అనారోగ్యము స్థాన చలనమూ తప్పనిసరి. ఈ రాశి విదేశీయులు చాలామంది స్వదేశముపైపు మొగ్గుచూపుదురు.

విద్యార్థులు రెండవ ఛాన్స్ చూడవలసి వచ్చును. ఉపాధ్యాయ ఉద్యోగ జీవనులకు స్థానచలనము తప్పనిసరి అగును. అధికారుల ఒత్తిడి మెమో సంజాయిషీలకు గురికావచ్చును. వ్యవసాయదారులకు రెండు పంటలూ సామాన్యము. వ్యాపారులకు లాభకాలము. సాధ్యమైన పనులు అవలీలగా చేయగలరు. రాజకీయనాయకులకు పెద్దగా కలసిరాదు. స్థిరత్వమును కోల్పోవచ్చును. సినీ కళారంగములవారు పరుల అండదండలకై అర్రులు చాచుదురు. సాంఘిక ఆదరణము మాత్రము కలదు.

ఈ రాశివారికి బుధ శుక్ర శనివారములు కొంత యెాగించును. శని కుటుంబస్థాన సంచారకాలమున తిలాదానము శివాభిషేకములు చేయ వలెను. రాహు కేతు దోషములచే పదవులు సెలవులు కోల్పోవచ్చును గావునా కాళహస్తి క్షేత్రదర్శనము రాహు కేతు పూజలు తప్పనిసరి. దుర్గా స్తోత్ర సప్తశతీ పారాయణలు మేలు చేకూర్చును.

అదృష్ట సంఖ్య : '6' 5,8 మిత్ర సంఖ్యలు. 15,24 తేదీలు శుక్ర, బుధ, శనివారములు కలిసిన మరింత యోగము.

అదృష్టరత్నం : చిత్త-పగడము, స్వాతి-గోమేధికం, విశాఖ-పుష్యరాగం ధరించవలెను.

అదృష్ట రుద్రాక్ష: పంచముఖి, చతుర్దశముఖి, ఏకవింశతిముఖి రుద్రాక్షధారణ శుభము.

శ్రీ హేవళంబి నామ సంవత్సర వృశ్చికరాశి ఫలితాలు

Astrologer: P.V.RadhaKrishna (Parakrijaya)
Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872, 9966680542
శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం

7 / 8	కు / బు 6	ర 5 శు కే 4
9	వృశ్చిక రాశి	3
10 రా గు 11	12	1 ల శ 2

వృశ్చికరాశి ఫలము

విశాఖ 4, అనూరాధ 1.2.3.4, జ్యేష్ఠ 1.2.3.4

ఆదాయం : 8 వ్యయం : 14

రాజపూజ్యం : 4 అవమానం : 5

Scorpio

గ్రహం	నుండి	వరకు	రాశి	స్థానం	ఫలం
గురుడు	ఉగాది 12-9-2017	12-9-2017 17-3-2018	కన్య తుల	లాభం వ్యయం	ధనలాభము ధనవ్యయం
శని	ఉగాది 20-6-2017 26-10-2017	20-6-2017 26-10-2017 17-3-2018	ధనస్సు వృశ్చికం ధనస్సు	ద్వితీయం జన్మం ద్వితీయం	ధననష్టం అనారోగ్యం ధననష్టం
రాహువు కేతువు	ఉగాది 18-8-2017	18-8-2017 17-3-2018	సింహం/కుంభం కర్కా/మకరం	దశమం/చతుర్థం నవమం/తృతీయం	స్థానచలనం లాభం

ఈ రాశి వారికి గురుడు ఉగాది నుండి **12-09-2017** వరకు **11**ట సువర్ణమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **12** ట తామ్రమూర్తిగా సంచరించును.శని ఉగాది నుండి **20-06-2017** వరకు ద్వితీయ స్థానమైన ధనూరాశి యందు **26-10-2017** వరకు వృశ్చికరాశియందు తదుపరి సంవత్సరాంత్యంవరకు ధనూరాశియందు రజితమూర్తిగా సంచరించును. రాహువు ఉగాది నుండి**18-08-2017** వరకు **10**వ స్థానమందు సువర్ణమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యంవరకు **9**వ స్థానమందు లోహమూర్తిగా సంచరించును. కేతువు ఉగాది నుండి **18-08-2017** వరకు **4**వ స్థానమందు సువర్ణమూర్తిగా తదుపరిసంవత్సరాంత్యం వరకు **3**వ స్థానమందు లోహమూర్తిగా సంచరించును.

ఈ రాశివారికి అర్ధసంవత్సరము కొంత యోగదాయకము గురు వ్యయసంచారమైనప్పటికీ సువర్ణమూర్తి మత్వము గావునా ఫరవాలేదు. శని కుటుంబ జన్మస్థాన సంచారములు కొంత బాధించును. శారీరిక ఇబ్బందులకు ఆకస్మిక ప్రమాదములకు ఔషధ సేవనమునకు గురిచేయును. రాహుసంచారము లాభ దాయకముగను కేతు సంచారము మోక్షప్రదముగనూ ఉండును.

విద్యార్థులు పెద్దగా గ్రేడులు సాధించలేరు. ఉపాధ్యాయ ఉద్యోగ జీవనులు అధికార ఆగ్రహమునకు గురికావచ్చును. స్థానచలనములు అనివార్యములు. మెమోలకు సంజాయిషీ హామీ పత్రములతో ఉద్యోగస్థిరత్వము గల్గును. వ్యవసాయదారులకు రెండు పంటలూ లాభించును.అసలుకు నష్టము వాటిల్లును. రాజకీయనాయకులు భూపతనస్థాయి చవిచూడగలరు. సినీ కళాకారులు గాసిప్పులకు అపభ్రంసములకు గురియగుదురు. జీవనము కష్టకాలముగా దోచును. అన్నిరంగముల వారికీ నామమాత్రపు ఆదాయమే. సాంఘిక గౌరవమునకు లోటు కొట్టొచ్చినట్లు కనబడును. చేపట్టిన పనులు వెనకబడును. నిందలు పడవలసి వచ్చును. పరీక్షలు వ్రాయు విద్యార్థులకంటె గూడా జాగ్రత్తగా ఈ రాశివారు నడుచుకొనవలెను.

ఈ రాశివారికి ఆది సోమ మంగళ గురువారములు కలిసివచ్చును. ఆచితూచి వ్యవహారములందు జాగ్రత్త పడవలెను. స్పెక్యులేషన్ లాభించదు. వ్యయగురు దోషమునకు గురుగ్రహ యంత్ర జప దాన హోమములు గావింపవలెను. శనిగ్రహ దోషమునకు మందపల్లి సందర్శించవలెను. నిరంతర భక్తివిశ్వాసములతో కర్తవ్యములను మాత్రమే నిర్వహింపవలెను. శివస్తోత్రము దుర్గా పారాయణము శుక్ర మంగళవార నియమములు మంచి ఉపశాంతిని కలగజేయును. శాంతి ప్రక్రియలు తప్పనిసరి.

అదృష్టసంఖ్య : **'9'** 1,2,3,4,7 మిత్ర సంఖ్యలు.ప్రతినెల 9,18,27 తేదీలు ఆది,సోమ, మంగళ, గురువారములు అదృష్టప్రదము.

అదృష్టరత్నం : విశాఖ-పుష్యరాగము, అనూరాధ-నీలము, జ్యేష్ట-పచ్చ ధరించవలెను

రుద్రాక్ష ధారణం : షణ్ముఖి, సప్తముఖి, పంచదశముఖి, షష్టదశముఖి, గౌరిశంకర

శ్రీ హేవళంబి నామ సంవత్సర ధనూరాశి ఫలితాలు

Astrologer: P.V.RadhaKrishna (Parakrijaya)
Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872, 9966680542

శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం

6 7	కు బు 5	ర చం శు 4 కే 3
8	ధనూ రాశి	2
రా 9 గు 10	11	12 ల 1 శ

ధనూరాశి ఫలము



మూల 1,2,3,4, పూర్వాషాడ 1,2,3,4, ఉత్తరాషాడ 1

ఆదాయం : 11 వ్యయం : 5
రాజపూజ్యం : 7 అవమానం : 5

గ్రహం	నుండి	వరకు	రాశి	స్థానం	ఫలం
గురుడు	ఉగాది 12-9-2017	12-9-2017 17-3-2018	కన్య తుల	దశమం లాభం	కార్యసిద్ధి ధనలాభం
శని	ఉగాది 20-6-2017 26-10-2017	20-6-2017 26-10-2017 17-3-2018	ధనస్సు వృశ్చికం ధనస్సు	జన్మం వ్యయం జన్మం	అనారోగ్యం ధనక్షయం అనారోగ్యం
రాహువు కేతువు	ఉగాది 18-8-2017	18-8-2017 17-3-2018	సింహం/కుంభం కర్కా/మకరం	నవమం/తృతీయం అష్టమం/ద్వితీయం	లాభం అనారోగ్యం

ఈ రాశి వారికి గురుడు ఉగాది నుండి **12-09-2017** వరకు **10**ట లోహమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **112** ట సువర్ణమూర్తిగా సంచరించును.శని ఉగాది నుండి **20-06-2017** వరకు జన్మ స్థానమైన ధనూరాశి యందు **26-10-2017** వరకు వృశ్చికరాశియందు తదుపరి సంవత్సరాంత్యంవరకు ధనూరాశియందు సువర్ణమూర్తిగా సంచరించును. రాహువు ఉగాది నుండి**18-08-2017** వరకు **9**వ స్థానమందు తామ్రమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యంవరకు **8**వ స్థానమందు తామ్రమూర్తిగా సంచరించును. కేతువు ఉగాది నుండి **18-08-2017** వరకు **3**వ స్థానమందు తామ్రమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **2**వ స్థానమందు తామ్రమూర్తిగా సంచరించును.

ఈ రాశివారికి ఏలినాటి శని ప్రభావము అధికముగా ఉండును. గురు బలము లాభప్రదముగనే ఉన్నది. రాహు,కేతువులు ఉపయుక్తులు కారు. కోర్టు వ్యవహారములలో బంధీయగుట మ్లేచ్ఛకృత్యములకు పాల్పడుట విరోధములకు కాలుదువ్వుట నిస్సిగ్గుగా సంచరించుట ఆకస్మిక ప్రమాదములకు లోనుగావుట కానవచ్చుచున్నది.

ఈ రాశి విద్యార్థులు సామాన్యార్హతలు సాధించగలరు. ఉత్తరార్థమున విద్యావ్యాసంగములు వృద్ధి పొందగలవు. విదేశీ విద్యాలాభములు కలవు. ఉద్యోగ జీవనులకు పూరట స్థిరత్వము కల్గును. వ్యాపార వ్యవహారములు గావించువారు బహు జాగరూకులై ప్రవర్తించవలెను. అయినను నష్టము కలగవచ్చు. ఆర్థికముగా బాగానేయుండును. రాహు అష్టమ సంచారము ఉత్తరార్థమున చాలా పీడ కలిగించును. ఈ రాశివారు రాహుగ్రహ అనుగ్రహమునకై ప్రయత్నించవలెను.

ఈ రాశివారికి ప్రథమార్థమున పుత్రుల వలన అధిక లాభము. గర్భిణులకు పుత్ర సంతతి కలుగును. స్థానచలనము అనివార్యమగును. ఆది,బుధ,గురువారములు కలిసివచ్చును. శనిగ్రహ దోషమునకు తిలాదానము మందపల్లి దర్శనము అత్యవసరము. చిన్న ప్రమాదములకు ఆస్కారమున్నది. రాహుగ్రహ యంత్రపూజ చాలా ముఖ్యము. మంగళ శనివార నియమములు కొంత మేలు చేకూర్చును.

అదృష్ట సంఖ్య : '3' మిత్ర సంఖ్యలు 1,2,4,7,9 మిత్ర సంఖ్యలు. ప్రతినెల 3,12,21,30 తేదీలు ఆది,సోమ, గురువారములు
అదృష్టరత్నం : మూలా-వైడూర్యము, పుర్వాషాడ-వజ్రము, ఉత్తరాషాడ-కెంపు
రుద్రాక్షధారణం : త్రిముఖి, ద్వాదశముఖి, ఏకోన్నవింశతిముఖి ధరించిన శుభం.

శ్రీ హేవళంబి నామ సంవత్సర మకర రాశి ఫలితాలు

Astrologer: P.V.RadhaKrishna (Parakrijaya)
Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872, 9492246872

శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం

5 6	కు బు 4	ర శు కే 3 2	
7	మకర రాశి	1 ల	
రా 8 గు 9	10	11 12 శ	

మకరరాశి ఫలము

ఉత్తరాషాడ 2,3,4,శ్రవణం 1,2,3,4, ధనిష్ఠ 1,2

ఆదాయం : 14 వ్యయం : 14

రాజపూజ్యం : 3 అవమానం : 1

Capricorn

గ్రహం	నుండి	వరకు	రాశి	స్థానం	ఫలం
గురుడు	ఉగాది 12-9-2017	12-9-2017 17-3-2018	కన్య తుల	నవమం దశమం	మిశ్రమం కార్యసిద్ధి
శని	ఉగాది 20-6-2017 26-10-2017	20-6-2017 26-10-2017 17-03-2018	ధనస్సు వృశ్చికం ధనస్సు	వ్యయం లాభం వ్యయం	ధనవ్యయం సర్వకార్యజయం ధనవ్యయం
రాహువు కేతువు	ఉగాది 18-8-2017	18-8-2017 17-3-2018	సింహం/కుంభం కర్కా/మకరం	అష్టమం/ద్వితీయం సప్తమం/జన్మం	అనారోగ్యం శారీరక శ్రమ

ఈ రాశి వారికి గురుడు ఉగాది నుండి **12-09-2017** వరకు **9**ట సువర్ణ మూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **10** ట రజిత మూర్తిగా సంచరించును.శని ఉగాది నుండి **20-06-2017** వరకు వ్యయ స్థానమైన ధనూరాశి యందు **26-10-2017** వరకు వృశ్చికరాశియందు తదుపరి సంవత్సరాంత్యంవరకు ధనూరాశియందు లోహమూర్తిగా సంచరించును. రాహువు ఉగాది నుండి**18-08-2017** వరకు **8**వ స్థానమందు రజిత మూర్తిగా తదుపరి సంవత్సరాంత్యంవరకు **7**వ స్థానమందు సువర్ణ మూర్తిగా సంచరించును. కేతువు ఉగాది నుండి **18-08-2017** వరకు **2**వ స్థానమందు రజిత మూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **1**వ స్థానమందు సువర్ణ మూర్తిగా సంచరించును.

ఈ రాశివారికి గురు బలము బాగున్నది. మంచి పదవీలాభము కల్గును. ఏలినాటి శని ప్రారంభమైనది. అపవాదములు సంక్లిష్టతలూ కలిగించును. భార్యవలన బహు లాభము. రాహు కేతువులకు బలము తక్కువ. రాహు అష్టమ సంచారము ఎంతవారికైనా పీడ కలిగించును. గురుడు లాభకారి ధనకారి అగును. పుత్రబలము పెరుగును. కేతువు ధననష్ట హేతువగును.

ఈ రాశి విద్యార్థులు ఉత్తమశ్రేణి విజేతలు. ఉపాధ్యాయ న్యాయ ఉద్యోగేతరులు ప్రశంసలు పొందగలరు. హేమలంబ ఉత్తరార్థము మంచి ఖ్యాతి తెచ్చి పెట్టును. సినీ కళా వృత్తి వ్యాపారులు లాభపడిననూ అపజయములకు గురియగుదురు. అధికారవర్గ ఆగ్రహము చవిచూడవలసి వచ్చును. వ్యవసాయదారులకు రెండు పంటలూ కలసి వచ్చును. పేరు ప్రఖ్యాతులకు లోపముండదు.

శారీరక అనారోగ్యము కొంత బాధపెట్టగలదు. ప్రమాదములు పొంచియున్నవి. ఈ రాశివారు అనేక సుందర ప్రదేశములను సందర్శింపగలరు. ఆహ్లాదమునకై చేయు యాత్రలందు ప్రమాదములు పొడజూపును. ప్రథమార్థము కన్నా ఉత్తరార్థమున అనుభవ అనుభూతులు చిరస్మరణీయమగును. సోమ మంగళ శుక్రవారములు యోగించును. శనికి తైలాభిషేకము చేయుటమంచిది. నువ్వులు మినుములు దానము చేయ వలెను. శనివార నియమములు రాహుయంత్ర ధారణము ఉపయుక్తము.

అదృష్ట సంఖ్య : '3' మిత్ర సంఖ్యలు 1,2,4,7,9 మిత్ర సంఖ్యలు. ప్రతినెల 3,12,21,30 తేదీలు ఆది,సోమ, గురువారములు

అదృష్టరత్నం : మూలా-వైడూర్యము, పుర్వాషాడ-వజ్రము, ఉత్తరాషాడ-కెంపు

రుద్రాక్షధారణం : త్రిముఖి, ద్వాదశముఖి, ఏకోన్నవింశతిముఖి ధరించిన శుభం.

శ్రీ హేవళంబి నామ సంవత్సర కుంభరాశి ఫలితాలు

Astrologer: P.V.RadhaKrishna (Parakrijaya)
Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872, 9492246872

శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం

4 5	కు బు 3	ర చం 2 శు 1 కే ల
6	కుంభ రాశి	12
రా 7 గు 8	9	10 11 శ

కుంభరాశి ఫలము



ధనిష్ట 3,4, శతభిషం 1,2,3,4,పూ॥భా1,2,3

ఆదాయం : 14 వ్యయం : 14
రాజపూజ్యం : 6 అవమానం : 1

గ్రహం	నుండి	వరకు	రాశి	స్థానం	ఫలం
గురుడు	ఉగాది 12-9-2017	12-9-2017 17-3-2018	కన్య తుల	అష్టమం నవమం	ధనవ్యయం లాభం
శని	ఉగాది 20-6-2017 26-10-2017	20-6-2017 26-10-2017 17-03-2018	ధనస్సు వృశ్చికం ధనస్సు	లాభం దశమం లాభం	సర్వకార్యజయం వ్యతిరేకత సర్వకార్యజయం
రాహువు కేతువు	ఉగాది 18-8-2017	18-8-2017 17-3-2018	సింహం/కుంభం కర్కా/మకరం	సప్తమం/జన్మం షష్టం/వ్యయం	శారీరకశ్రమ సర్వకార్యజయం

ఈ రాశి వారికి గురుడు ఉగాది నుండి **12-09-2017** వరకు **8**ట తామ్రమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **9**ట లోహమూర్తిగా సంచరించును.శని ఉగాది నుండి **20-06-2017** వరకు లాభస్థానమైన ధనూరాశి యందు **26-10-2017** వరకు వృశ్చికరాశియందు తదుపరి సంవత్సరాంత్యంవరకు ధనూరాశియందు సువర్ణమూర్తిగా సంచరించును. రాహువు ఉగాది నుండి**18-08-2017** వరకు **7**వ స్థానమందు లోహమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యంవరకు **6**వ స్థానమందు రజితమూర్తిగా సంచరించును. కేతువు ఉగాది నుండి **18-08-2017** వరకు **1**వ స్థానమందు లోహమూర్తిగా తదుపరిసంవత్సరాంత్యం వరకు **12**వ స్థానమందు రజితమూర్తిగా సంచరించును.

ఈ రాశివారికి గురు అష్టమ సంచారము ధననష్ట దాయకము. భాగ్యసంచారము నిలకడను కలిగించును. శని సంచారము సంవత్సరమంతయూ ధనలాభమునూ పితృమూలక సుఖమునూ కలిగించును. రాహు కేతువులు సంచారవశమున గౌరవభంగము దుఃఖము కార్య వైఫల్యము సూచింతురు.

ఈ రాశి విద్యార్థులు విజయమును పొందగలరు. వృత్తిరీత్యా వైద్య న్యాయ వృత్తులవారు ఒత్తిడిని ప్రభుత్వ నిర్బంధమును ఎదుర్కొన వచ్చును. ఉపాధ్యాయ ఉద్యోగ జీవనులకు స్థానభ్రంశ అపమార్గములు. తప్పుకు దొరకకుండా జారిపోవుట జరుగును. కొందరు నిర్వాసితులై తక్కువ స్థాయిని పొందవచ్చును. ఇతర వృత్తులవారు ఉత్తరార్థమున లాభములను పొందగలరు. అన్ని రంగముల వారికీ ఈ వత్సరము కొంత అనుకూల కాలమే అగును.

ఈ రాశి వారు ఎంత గూఢముగానున్న అంత మంచిది.ఎక్కువ శ్రమించి తక్కువ ఆశించినట్లుండును. ఈ రాశి వారికినీ వైఫల్యములు నడుమ నడుమ గౌరవ భంగములూ తప్పక పోవచ్చును. ఏదైనమా అష్టమగురు సంచారకాలము ప్రథమార్థమున షష్టరాహు కాలము ఉత్తరార్థమున మానసిక క్లేశములను అధిక భయమును సూచించును. మంగళ శుక్ర సోమ వారములు కలసి వచ్చును. దుర్గారాధనము రాహుగ్రహ యంత్ర పూజనము శనగలు మినుముల దానము ఉపయుక్తమగును. శివాభిషేకములు సుబ్రమణ్య స్తోత్ర పఠనములు మేలు.

అదృష్ట సంఖ్య : '8' 5,6 మిత్ర సంఖ్యలు. ప్రతినెలా 8,17,26 తేదీలు బుధ, శుక్ర, శనివారాలు కలిసిన మరింత శుభము.
అదృష్టరత్నం : ఉత్తరాషాడ-కెంపు, శ్రవణం-ముత్యం, ధనిష్ట-పగడం
రుద్రాక్షధారణం : అష్టముఖి, నవముఖి, సప్తదశముఖి, షష్టదశముఖి, గణేశరుద్రాక్ష

శ్రీ హేవళంబి నామ సంవత్సర మీనరాశి ఫలితాలు

Astrologer: P.V.RadhaKrishna (Parakrijaya)
Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872, 9966680542

శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం

4 3	బు కు 2	ర శు చం కే 1 12
5	మీన రాశి	11
రా 6 7 గు	8	9 శ 10

మీనరాశి ఫలము



పూ॥భా4, ఉ॥భా1,2,3,4, రేవతి 1,2,3,4

ఆదాయం : 11 వ్యయం : 5
రాజపూజ్యం : 2 అవమానం : 4

గ్రహం	నుండి	వరకు	రాశి	స్థానం	ఫలం
గురుడు	ఉగాది 12-9-2017	12-9-2017 17-3-2018	కన్య తుల	సప్తమం అష్టమం	లాభం ధనవ్యయం
శని	ఉగాది 20-6-2017 26-10-2017	20-6-2017 26-10-2017 17-03-2018	ధనస్సు వృశ్చికం ధనస్సు	దశమం నవమం దశమం	వ్యతిరేకత మిశ్రమం వ్యతిరేకత
రాహువు కేతువు	ఉగాది 18-8-2017	18-8-2017 17-3-2018	సింహం/కుంభం కర్కా/మకరం	షష్టం/వ్యయం పంచమం/లాభం	సర్వకార్యజయం ధనవృద్ధి

ఈ రాశి వారికి గురుడు ఉగాది నుండి **12-09-2017** వరకు **7**ట రజితమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **8**ట తామ్రమూర్తిగా సంచరించును. శని ఉగాది నుండి **20-06-2017** వరకు దశమ స్థానమైన ధనూరాశి యందు **26-10-2017** వరకు వృశ్చికరాశియందు తదుపరి సంవత్సరాంత్యంవరకు ధనూరాశియందు తామ్రమూర్తిగా సంచరించును. రాహువు ఉగాది నుండి **18-08-2017** వరకు **6**వ స్థానమందు తామ్రమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యంవరకు **5**వ స్థానమందు లోహమూర్తిగా సంచరించును. కేతువు ఉగాది నుండి **18-08-2017** వరకు **12**వ స్థానమందు తామ్రమూర్తిగా తదుపరి సంవత్సరాంత్యం వరకు **11**వ స్థానమందు లోహమూర్తిగా సంచరించును.

ఈ రాశివారికి గురు బలము ఉత్తరార్థమున తగ్గుచున్నది . అష్టమ సంచార కాలము కష్ట భాజనము. మాట చెల్లక ఇబ్బంది పడుదురు. శనిసంచారము కార్య రాజ్య స్థానముల హానిని సూచించును. ఈ రాశివారు కొంత మందబుద్ధిగనూ స్తబ్ధతను నిరాలసతనూ పొందుదురు. పుత్రక్లేశము బుద్ధిమాంద్యత ధననష్టము సూచనీయము. ఆదాయమునకు మించి ఖర్చుచేయగలరు. సాంఘిక గౌరవము సగమగును. శాసనాధికారమును కోల్పోయి పరువు నష్టమైనట్లు భావింతురు. ఉత్తరార్థము ఎక్కువ కష్టకాలముగా నుండును.

ఈ రాశి విద్యార్థులకు కష్టించినగానీ ఫలితము దక్కదు. ఉత్తరార్థమున మందకొడిగా విద్యా వ్యాసంగము మరుగున పడును. ఉద్యోగ ఉపాధ్యాయ జీవనులకు ఉత్తరార్థమున స్థాన చలనములు అధికార ఆగ్రహమునకు గురికావచ్చును. వైద్యన్యాయ వృత్తులవారు కూడా తగు గౌరవమును పొందలేరు. రాజకీయ నాయకులు తమ అస్థిత్వమునకై ఆరాటపడవలసి వచ్చును. రైతులకూ వ్యవసాయదారులకూ రెండు పంటలూ అతి సామాన్యముగా నుండును. సినీ కళా రంగములవారు పెద్దగా రాణింపలేరు.ముఖ్య నిర్ణయములు ప్రథమార్థమున గైకొనుట మంచిది. తెలిసిన విషయము గూడా తెలియక గుర్తునకురాక తికమక పడుదురు.

ఈ రాశివారికి ఆర్థిక కళారంగములు సామాన్యము. వ్యవహారములు సూత్రప్రాయముగా జరుగును. సాంఘిక గౌరవమునకై అటమటింప వలసివచ్చును. ఆది,సోమ గురువారములు కలసివచ్చును. అర్ధాష్టమ గురు సంచార దోషమునకు దత్తాత్రేయ పూజ దక్షిణామూర్తి ఆరాధనము గురుగ్రహ యంత్ర పూజనము శనగల దానము యుక్తము. సంవత్సరారంభ ప్రథమార్థమున మినుములు దానమిచ్చుట దుర్గారాధనము మేలు చేకూర్చ గలవు. నిరంతర దైవ సాన్నిధ్యమున ఆధ్యాత్మిక ధృక్పథములు మెరుగు పడగలవు.

అదృష్ట సంఖ్య : '3' 1,2,4,7,9 మిత్ర సంఖ్యలు. ప్రతినెలా 3,12,21,30 తేదీలు ఆది, సోమ, గురువారములు కలిసిన మరింత శుభము.
అదృష్టరత్నం : పూర్వాభాద్ర-పుష్యరాగం,ఉత్తరాభాద్ర-నీలం,రేవతి-పచ్చ
రుద్రాక్షధారణం : త్రిముఖి, సప్తముఖి, ద్వాదశముఖి, షష్టదశముఖి శుభము.

శ్రీ హేవళంబి
నామ సంవత్సరములో ముఖ్య పండుగలు
శ్రీ మేధా దక్షిణామూర్తి జ్యోతిషనిలయం

శ్రీ హేవళంబి నామ సంవత్సరములో ముఖ్య పండుగలు
(29-03-2017 నుండి 17-03-2018)

2017 - చైత్రమాసము

29 తెలుగు సంవత్సరాది, ప్రపాదానమ్, వసంత నవరాత్రారంభం,చంద్రదర్శనం
30 సౌభాగ్య గౌరీవ్రతం, గణేశపూజ
31 శుక్రమూఢమి పూర్తి

ఏప్రిల్ 2017

1 శ్రీపంచమి, నాగపంచమి
5 శ్రీరామనవమి
6 ధర్మరాజ దశమి
7 మతత్రయైకాదశీ
8 వామన ద్వాదశీ
10 మేషసంక్రమణం
11 చైత్రపూర్ణిమ
16 మత్స్య జయంతి
22 మతత్రయైకాదశీ
24 వరాహజయన్తీ
25 మాసశివరాత్రి
26 సర్వేషామమవాస్య

వైశాఖమాసము

27 చంద్రదర్శనం
29 అక్షయ తృతీయ, బలరామజయన్తి నాగచతుర్థీ

మే 2017

3 అపరాజితాదేవి పూజ
6 మతత్రయైకాదశీ
7 పరశురామద్వాదశీ
9 నృసింహజయన్తీ
10 వైశాఖపూర్ణిమ, సంపద్గౌరీవ్రతం
11 వృషభ సంక్రమణం
21 హనుమజ్జయంతి,నిజకర్తరి
22 మతత్రయైకాదశీ
24 మాసశివరాత్రి
25 సర్వేషామమావాస్య

జ్యేష్ఠమాసము

మే27 చంద్రదర్శనమ్
29 అగస్త్యాస్తమయం

జూన్ 2017

4 దశపాపహర దశమీ, సేతుబంధనరామేశ్వర ప్రతిష్ఠా
5 నిర్జలైకాదశి, మతత్రయైకాదశీ
9 జ్యేష్ఠపూర్ణిమ, సావిత్రీవ్రతం, వృషభపూజ, ఏరువాక పూర్ణిమ
12 మిథున సంక్రమణం
20 మతత్రయైకాదశీ
21 కూర్మజయన్తీ
22 మాసశివరాత్రి
23 సర్వేషామమావాస్య

ఆషాఢమాసము

25 చంద్రదర్శనమ్, పూరీజగన్నాథ రథోత్సవము
28 స్కంద పంచమి
29 కుమారషష్ఠి

జూలై 2017

4 శయనైకాదశీ, తొలిఏకాదశి,మతత్రయైకాదశీ
5 చాతుర్మాస్య వ్రత ప్రారంభం
9 గురుపూర్ణిమ, వ్యాసపూజ
13 కర్కాటక సంక్రమణం, దక్షిణాయనం ప్రారంభం
19 స్మార్తైకాదశీ
21 మాసశివరాత్రి

శ్రావణమాసము

24 చంద్రదర్శనం
26 దూర్వాగణపతి వ్రతం
27 నాగపూజ
28 నాగపంచమి, సామవేదులకు ఉపాకర్మ

ఆగస్టు 2017

3 మతత్రయైకాదశీ
4 వరలక్ష్మీ వ్రతం
7 శ్రావణపూర్ణిమ, చంద్రగ్రహణం
11 సంకటహర చతుర్థీ
13 సింహసంక్రమణం
14 శ్రీకృష్ణజన్మాష్టమీ
17 స్మార్తైకాదశీ
19 శనిత్రయోదశి
20 మాసశివరాత్రి
21 సర్వేషామమావాస్య

భాద్రపదమాసం

22 అగస్త్యోదయం
23 చంద్రదర్శనం
24 షోడశోమావ్రతం (16కుడుముల తద్ది)
25 వినాయకచవితి
26 ఋషిపంచమి
27 సూర్యషష్ఠి, బౌద్ధజయంతి
30 కేదారవ్రతం

సెప్టెంబరు 2017

2 మతత్రయైకాదశీ
3 వామనజయంతి
5 అనంతపద్మనాభ చతుర్దశి
6 పూర్ణిమ
7 మహాలయ పక్షపారంభం
14 కన్యాసంక్రమణం
16 మతత్రయైకాదశీ
18 మాసశివరాత్రి
19 సర్వేషామమావాస్య

ఆశ్వయుజమాసం

20 చంద్రదర్శనం, దేవీశరన్నవరాత్ర ప్రా.
27 దేవీత్రిరాత్రవ్రతం, సరస్వతీపూజ
28 దుర్గాష్టమీ
29 మహర్నవమి
30 విజయదశమి, శమీపూజ

అక్టోబరు 2017

1 మతత్రయైకాదశీ
5 పూర్ణిమ, ఆగ్రయణం
7 అట్లతద్దె
14 తులాసంక్రమణం
15 మతత్రయైకాదశీ
17 నరకచతుర్దశి
18 మాసశివరాత్రి
19 దీపావళి,సర్వేషామమావాస్య

కార్తికమాసం

అక్టోబరు 2017

20 ఆకాశదీపప్రారంభం, అఖండదీపప్రారంభం
21 చంద్రదర్శనం, భగినిహస్త భోజనం
23 నాగులచవితి
25 నాగపంచమి
31 బోధనైకాదశీ,మతత్రయైకాదశీ

నవంబరు-2017

1 చిలుకద్వాదశి, క్షీరాబ్ధిద్వాదశి
2 శనిత్రయోదశి
3 జ్వాలాతోరణం
4 పూర్ణిమ, మహాకార్తీకి
13 వృశ్చిక సంక్రమణం
14 మతత్రయైకాదశీ
16 మాసశివరాత్రి
18 సర్వేషామమావాస్య

మార్గశీర్షమాసం

19 పోలేరమ్మ స్వర్గం
20 చంద్రదర్శనం
24 సుబ్రహ్మణ్యషష్ఠి
26 కాలభైరవాష్టమీ
30. మతత్రయైకాదశీ

డిశంబరు-2017

1 హనుమద్వ్రతం
2 దత్తాత్రేయోత్పత్తి, దత్తజయంతి
3 పూర్ణిమ
5 పరశురామ జయన్తీ
12 ధనుస్సంక్రమణం, ధనుర్మాసప్రారంభం
13 మతత్రయైకాదశీ
16 శనిత్రయోదశి, మాసశివరాత్రి
17 సర్వేషామమావాస్య

పౌషమాసం

19 చంద్రదర్శనం

Astrologer: P.V.RadhaKrishna (Parakrijaya)
Contact: Parakrijaya@gmail.com, Cell : +91 9966455872, 9492246872